

మాక్‌పోలింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విద్యార్థులకు సూచించారు. కూకట్‌పల్లి డివిజన్ చైతన్య పాఠశాలలో మాక్ పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై విద్యార్థులు నిర్వహించిన ఎలక్షన్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని యువతకు పిలుపునిచ్చారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ సబీహబేగంకు వినతిపత్రం అందజేస్తున్న రాధాకృష్ణ సొసైటీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

● కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): రాధాకృష్ణ హౌసింగ్ సొసైటీ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం హామీనిచ్చారు. రాధాకృష్ణ హౌసింగ్ సొసైటీ సంక్షేమ సంఘం సభ్యులు శనివారం కార్పొరేటర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ రాధాకృష్ణ హౌసింగ్ సొసైటీ కాలనీలో పర్యటించారు. డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో రాధాకృష్ణ హౌసింగ్ సొసైటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ సుభాని, ప్రధాన కార్యదర్శి నర్సింలు, సభ్యులు, సాంబయ్య, అమీర్, జలమండలి సిబ్బంది రమేశ్, సయ్యద్ రియాజ్, అస్లం, అబ్దుల్ హమీద్, మల్లేశ్, తాతారావు, రహీం, అక్రమ్ పాల్గొన్నారు.

మహిళల భద్రతకు పెద్దపీట: సీపీ

హైదరాబాద్ సిటీ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మహిళల భద్రత కోసం ఉమెన్ సేఫ్టీ వింగ్ నిరంతరం పనిచేస్తోందని సీపీ అవినాష్ మహంతి అన్నారు. వారం రోజుల వ్యవధిలో (జూన్ 29 నుంచి జూలై 5 వరకు) కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో 154 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించారు. మహిళలను, యువతులను వేధిస్తున్న వారిపై, ఆన్‌లైన్‌లో వేధింపులకు గురిచేస్తున్న వారిపై 57 కేసులు నమోదు చేశారు. మహిళల భద్రతపై ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో 85 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గృహహింసకు సంబంధించి మహిళా పోలీస్‌స్టేషన్‌లో 29 ఫిర్యాదులు రాగా వాటిలో 11 మందిపై కేసులు నమోదు చేశారు. మిగతా జంటలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ బృందం ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో దాడులు చేసి వ్యభిచారం చేస్తున్న ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు 9 మంది యువతులను రక్షించారు. ఆపరేషన్ ముస్కాన్ 11లో భాగంగా 74 మంది చిన్నారులను కాపాడిన పోలీసులు, 69 మంది పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న వారిపై 23 కేసులు నమోదు చేశారు. భరోసా సెంటర్‌లో కుటుంబ కలహాలతో వచ్చిన 31 జంటలకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

ఏవోసీ సెంటర్‌లో అగ్నివీరుల రిక్రూట్‌మెంట్ ర్యాలీ

● ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 14 వరకు నిర్వహణ

అల్వాల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో అగ్నివీరుల రిక్రూట్‌మెంట్ ర్యాలీ తేదీలు ఖరారయ్యాయి. ఈనెల 31 నుంచి సెప్టెంబరు 14 వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు రక్షణశాఖ పౌరసంబంధాల అధికారి శివహరి నాయక్ తెలిపారు. సికింద్రాబాద్‌లోని ఏవోసీ సెంటర్ జోగిందర్‌సింగ్ స్టేడియంలో ఈ ర్యాలీలు జరగనున్నాయి. ఈ నియామకాల్లో భాగంగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ (జీడీ), అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ పోస్టులను భర్తీ చేయనున్నారు. వివిధ కేటగిరీల్లో అత్యుత్తమ క్రీడాకారులకు ప్రత్యేక స్పోర్ట్స్ ట్రయల్స్ కూడా ఉంటాయని అధికారులు చెప్పారు. ఇందుకోసం జూలై 31తేదీన ఉదయం 6 గంటలకు జోగిందర్ సింగ్ స్టేడియంలో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. పలు అథ్లెటిక్స్ రంగాలలో జాతీయ లేదా అంతర్జాతీయ స్థాయి క్రీడా సర్టిఫికెట్లు అవసరమని తెలిపారు. మరింత సమాచారం కోసం హెడ్‌క్వార్టర్ ఏవోసీ సెంటర్‌ను లేదా www. join indianarmy.nic.in ను సందర్శించాలని పేర్కొన్నారు.

ఎస్‌హెచ్‌వోగా సుబ్బారావు బాధ్యతలు



కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా వెంకటసుబ్బారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్తున్న రాజేష్‌కు సుబ్బారావు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

\- కేపీహెచ్‌బీకాలనీ, ఆంధ్రజ్యోతి

బోరబండ ఎంఎంటీఎస్ రైల్వే సమాచారం

అల్లాపూర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా (వయా సికింద్రాబాద్) వైపునకు వెళ్లే రైల్వే సమాచారాన్ని అధికారులు ఆదివారం వెల్లడించారు. ++ గుర్తు కలిగినవి సోమవారం నుంచి శుక్రవారం వరకు, && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే ఏప్రిల్ 20 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. రైలు రద్దు, సమయసూచికలో మార్పులకు స్టేషన్‌లో సంప్రదించాలని చెప్పారు.

లింగంపల్లి:
ఉదయం 05:57,06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12, మధ్యాహ్నం 12:01&&
సాయంత్రం 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++, రాత్రి 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++, అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమ:
ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&
సాయంత్రం 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36, రాత్రి 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు:
ఉదయం 07:20, 08:15, 10:05
సాయంత్రం 16:20++&&, 17:30, 19:10, రాత్రి 20:13, 29:25

మేడ్చల్‌కు: ఉదయం 10:26, సాయంత్రం 18:46

ఘట్‌కేసర్‌కు: సాయంత్రం 17:36

తెలుగు వారు పవిత్రంగా భావించే తిథుల్లో ఏకాదశి ఒకటి. ప్రతి నెలలో రెండు సార్లు ఏకాదశి తిథులు ఉన్నప్పటికీ, ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశికి ప్రాధాన్యత ఇస్తారు. హిందువుల క్యాలెండర్ ప్రకారం ఆషాఢమాసం తొలి ఏకాదశిని ఆదివారం రోజున ఘనంగా జరుపుకోనున్నారు. తొలి ఏకాదశిని పురస్కరించుకుని కూకట్‌పల్లి జంట సర్కిళ్లలోని వైష్ణవ, శివాలయాలు ముస్తాబయ్యాయి. నేటి నుంచి ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు దక్షిణ దిశగా వాలుతున్నట్లు కనిపిస్తాడు. అందుకనే ఏకాదశి నుంచి దక్షిణాయనం ప్రారంభమవుతుందని పలువురు పండితులు చెబుతున్నారు.

కూకట్‌పల్లి, జూలై 5 (ఆంధ్రజ్యోతి)



ప్రసన్న వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు(ఫైల్)

నేడే తొలిఏకాదశి

వేడుకలకు ముస్తాబైన ఆలయాలు ● పిండివంటలకు ప్రాధాన్యం

తొలి ఏకాదశిని పురస్కరించుకుని కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలోని వైష్ణవ, శివాలయాలు ముస్తాబయ్యాయి. కూకట్‌పల్లిలో సీతారామచంద్రస్వామి ఆలయం, అదృష్టస్ కాలనీలోని రామాలయం, శివాలయం, కేపీహెచ్‌బీ బస్టాపు సమీపంలోని వేంకటేశ్వర స్వామి ఆలయం, సర్దార్ పటేల్‌నగర్‌లోని వేంకటేశ్వర ఆలయం, శ్రీలా

ముస్తాబైన ఆలయాలు..

పార్క్ ప్రైడ్ వేంకటేశ్వర స్వామి ఆలయం, హైదర్‌నగర్ డివిజన్‌లోని హెచ్‌ఎంటీ హిల్స్ రామాలయం, శాతవాహననగర్‌లోని శివాలయం, శ్రీనివాసకాలనీలోని శివాలయం, వివేకానందనగర్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయాలు ఉన్నాయి. వేడుకలకు ఆలయాలను ముస్తాబు చేశారు. ఆదివారం ఉదయం నుంచే భక్తులు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. ఉపవాస దీక్షల్లో ఉన్న వారు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ దైవస్మరణలో నిమగ్నమవుతారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.



ఆల్విన్ కాలనీ ఫేజ్2లో కూరగాయలతో అలంకరించిన నల్లపోచమ్మ



ప్రశాంత్‌నగర్ ఆలయంలో కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి

పిండి వంటలు ప్రత్యేకం..



తొలి ఏకాదశి పండుగను హిందువులు ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ రోజున పేద, ధనిక అన్న భేదం లేకుండా అందరూ చేసుకుంటారు. సకినాలు, గారెలు, అరిసెలు, చెగోడీలు వంటి పిండి పదార్థాలు తయారు చేయడంలో మహిళలు తీరిక లేకుండా గడుపుతుంటారు.



తులసి ఆకులతో వేంకటేశ్వరసామికి ప్రత్యేక పూజలు

ప్రసన్న వేంకటేశ్వరాలయంలో లక్ష తులసి పూజ



కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం తొలి ఏకాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. లక్ష తులసి పూజ అనంతరం పలు రకాల పండ్లతో విశేష ప్రసాదాలను భక్తులకు అందిస్తాం. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తాం.

\- పృథ్వీకృష్ణ, ఆలయ అర్చకులు

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

హైదర్‌నగర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. గ్రీన్ ఇండియా మిషన్‌లో భాగంగా హైదర్‌నగర్‌లోని నిజాంపేట రోడ్డులో శనివారం స్మార్ట్ లివింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి కార్పొరేటర్ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఏజీఎం శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సింధూష, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు



దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరిస్తున్న అధికారులు

పరిసరాల శుభ్రత పాటించాలి

● ఎంటమాలజీ సూపర్‌వైజర్ నర్సింలు

హైదర్‌నగర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): దోమల నివారణకు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని కూకట్‌పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజీ సూపర్‌వైజర్ డి. నర్సింలు ప్రజలకు సూచించారు. దోమల నివారణలో భాగంగా నిజాంపేట అల్లాపూర్ సొసైటీ కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి యాంటీ లార్వల్ ఆపరేషన్ బృందాలను తనిఖీ చేశారు. ఇంటి పరిసరాల్లో ఎక్కువగా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ తేజశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

● కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్

హైదర్‌నగర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ హనుమాన్ నగర్‌లోని సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి హనుమాన్‌నగర్ కాలనీలో కార్పొరేటర్ శనివారం పర్యటించారు. సీసీరోడ్డు నిర్మాణం చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉందని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, వెంటనే పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నాయకులు రామకృష్ణగౌడ్, పోశెట్టిగౌడ్, ఇద్దయ్య, లక్ష్మణ్, సందీప్, శంషాద్, వెంకటేశ్, హరిశంకర్, నిరంజన్, రమేష్, శ్రీను, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

పీర్ల పండుగలో పాల్గొన్న కార్పొరేటర్..

ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడలోని దర్గాలో గౌస్ ఆధ్వర్యంలో పీర్ల పండుగను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు. స్థానికులు శివరాజ్‌గౌడ్, ఇమ్రాన్, పద్మారావు, సుబాబా, కల్యాణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



పీర్ల పండుగలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



బాగెల్‌స్టెయిన్ అవుట్‌లెట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న థియరీ వీల్

బాగెల్‌స్టెయిన్ అవుట్‌లెట్ ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): బాగెల్‌స్టెయిన్ విదేశాల్లో మాదిరిగానే ఇండియాలోనూ వ్యాపార వృద్ధికి అవకాశాలు ఉన్నాయని ఆ సంస్థ సీఈఓ థియరీ వీల్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం కేపీహెచ్‌బీలోని నెక్సస్ మాల్‌లో ఫ్రాంఛైజీ అవుట్‌లెట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2011లో స్థాపించిన బాగెల్ స్టెయిన్ ఫ్రాన్స్, ఇటలీ, లక్సెంబర్గ్, స్విట్జర్లాండ్‌లలో 107 దుకాణాలతో నడుస్తోందన్నారు. 2029 నాటికి భారత్‌లో వంద అవుట్‌లెట్స్‌ను ప్రారంభిస్తామని ఆయన చెప్పారు.

కాపు సంఘం అధ్యక్షుడిగా భగవాన్



కాపు సంఘం నూతన కమిటీ సభ్యులు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా పీఎస్‌ఆర్‌కే భగవాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేపీహెచ్‌బీలో శనివారం కాపు సంఘం నాయకులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బీఎస్ మల్లేశ్వర్‌రావు, ప్రధానకార్యదర్శిగా అడబాల నరేన్, కోశాధికారిగా కొత్తపల్లి సుబ్బారావు, సంయుక్త కార్యదర్శిగా పిల్లా నారాయణరావు, కార్యవర్గ సభ్యులుగా పోతురాజు వెంకటసుభాష్, వలవల నాయుడు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు భగవాన్ మాట్లాడుతూ, అందరి సహకారంతో కాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

కేపీహెచ్‌బీలో రామదాసు కీర్తనలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ధర్మవర్ధిని ట్రస్ట్, విజయగణపతి ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో భద్రాచల రామదాసు కీర్తనల కార్యక్రమాన్ని శనివారం కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లో నిర్వహించారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు, శేషులత విశ్వనాథ్‌లకు స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, శైలజ దంపతులు స్వాగతం పలికారు. భద్రాచల రామదాసు కీర్తనల గానం, వ్యాఖ్యానం వినేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

నిబంధనలకు విరుద్ధంగా హాస్టల్స్ నిర్వహణ

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): వివేక్‌నగర్‌లోని ఆర్‌జీవీ, కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్ 1లోని ఆర్‌టీఆర్ లేడీస్ హాస్టల్ వారు న్యాప్‌కిన్స్ డ్రైనేజీలో వేస్తున్నారు. మూసాపేట సర్కిల్ ఏఎంవోహెచ్ డా. కార్తీక్ హాస్టల్స్‌ను సందర్శించారు. సోమవారం వరకు సమయమిస్తున్నామని, న్యాప్‌కిన్స్ డ్రైనేజీలో వేయకుండా చూడాలని, లేకపోతే హాస్టల్స్‌ను సీజ్ చేస్తామని కార్తీక్ హెచ్చరించారు. ఇప్పటికే రెండు సార్లు నోటీసులు ఇచ్చామని ఆయన గుర్తు చేశారు.

డా.ప్రకాష్‌కు మెడికల్ ఎక్స్‌లెన్సీ అవార్డు



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డా. ప్రకాష్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా బ్రాంచి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే పురస్కరించుకుని మెడికల్ ఎక్స్‌లెన్సీ అవార్డులను శనివారం ప్రదానం చేశారు. కేపీహెచ్‌బీలోని మైక్రో కేర్ ఈఎన్‌టీ హాస్పిటల్ అధినేత డా.విన్నకోట శ్రీప్రకాష్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న ప్రకాశ్‌కు కేపీహెచ్‌బీ వైద్యులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తాం

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, జూలై 5(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ కాయిదమ్మకుంట చెరువును సందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు కృషి చేస్తున్నామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కాయిదమ్మ చెరువు సందరీకరణ పనులను ఎమ్మెల్యే శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షకాలంలోపు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. సీఎస్‌ఆర్ నిధులతో చేపడుతున్న చెరువు సుందీకరణకు పరిసర ప్రాంతావాసులు కూడా తోడ్పాటు అందించాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులను సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందజేస్తామని చెప్పారు.



సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

హైదర్‌నగర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): సీపీఐ రాష్ట్ర మహాసభలను ఆగస్టు 19 నుంచి 22 వరకు నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ మండల కార్యదర్శి కృష్ణ కోరారు. శనివారం కూకట్‌పల్లి రాజీవ్‌గాంధీనగర్‌లో ఇంటింటికి సీపీఐ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో సీపీఐ రాష్ట్రమహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్రంలోని అన్ని మండలాల నుంచి ఎంపిక చేసిన వెయ్యి మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని చెప్పారు. నాయకులు మనోచారి, నారాయణ, చంద్రమ్మ, ఉమారాణి, సరోజ, రిజ్వానా, నాగమణి, కళావతి పాల్గొన్నారు.



ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

రోడ్డుపై పడిన చెట్ల తొలగింపు

హైదర్‌నగర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో శుక్రవారం రాత్రి వీచిన ఈదురుగాలులు, వర్షానికి రెండు పెద్ద చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు కూకట్‌పల్లి సర్కిల్ డిజాస్టర్ వారికి సమాచారం అందించారు. వెంటనే వారు స్థానికులకు ఇబ్బందులు లేకుండా చెట్లను తొలగించారు. చెట్లను తొలగించిన డిజాస్టర్ టీఎంకు స్థానికులు, కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 33, వంకాయ 28, బెండకాయ 55, పచ్చిమిర్చి 50, బజ్జిమిర్చి 35, కాకరకాయ 45, బీరకాయ 45, క్యాబేజీ 15, బీన్స్ 95, క్యారెట్ 37, గోబిపువ్వు 30, దొండకాయ 35, చిక్కుడుకాయ 60, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 28, క్యాప్సికం 60, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 23, కంద 55, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 24, చామగడ్డ 31, ముల్లంగి 4-5, చిలగడదుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగకాయలు 8-10, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 55, లోబా 23, ఆకాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

IN THE COURT OF THE HON'BLE VIII ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT L.B. NAGAR
I.A.No. 885,886 of 2014
IN
LGOP No.740 of 2016
Between:
Smt. Gokari Kamalamma & Another ...Petitioners
AND
K. Sreenivasa Rao & others ...Respondents

NOTICE

To
1. Smt. Challa Kalyani R/o Flat No.207, H.No.2-1-407/A8/3, Shanthi Bhavan, Nallakunta, Hyderabad
2. Smt. J.Viswa Bharathi, R/o Plot No.4, Saptagiri Nagar, Mehdipatnam, Hyderabad.
3. A.Hanumantha Rao, R/o Flat No.305, Apex Apartments, A.C. Guards, Hyderabad
4. Smt.K.Sudhira, R/o Plot No.7, HUDA Trade Centre Lingampalli, Hyderabad.
5. M.Prabhakara, R/o H.No.A/34, Phase-II, Allwyn Colony, Kukatpally, Hyderabad

Whereas the petitioner named above has filed LGOP No.740 of 2016 against you and 35 others for declaring respondents as land grabbers and prosecute respondents as per land Grabbing Act and direct the respondents to deliver vacant possession and pay damages to petitioners.
PLEASE take that the above LGOP stands posted to 15-07-2025 for your appearance. You are required to appear before the Hon'ble court on 15-07-2025 at 10:30 AM in person or through an advocate failing which, the matter will be heard and decided in your absence.

//BY ORDER OF THE COURT//
D.Rama Krishna, Advocate
Flat No.504 & 506, Balaji Arcade, New Nallakunta, Hyderabad-44
Cell No.9848814343



సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్

అల్లూరి సీతారామరాజునగర్‌లో సమస్యలు పరిష్కరిస్తా

● కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, జూలై 5(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ అల్లూరి సీతా రామరాజునగర్ కాలనీలోని సమస్యలను పరిష్కారిస్తామని కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్ అన్నారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు శనివారం కార్పొరేటర్ శ్రీకాంత్ జలమండలి అధికారులతో కలిసి ఇక్కడ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలోని డ్రైనేజీ సమస్యలను త్వరలోనే పరిష్కారిస్తా మన్నారు. తాగునీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



హనుమాన్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

హైదర్‌నగర్, జూలై 5(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ హనుమాన్ నగర్‌లో సీసీరోడ్డు నిర్మాణం చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉందని కాలనీవా సులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఆయన శనివారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి హనుమాన్‌నగర్ కాలనీలో పర్యటించి సీసీరోడ్డు నిర్మాణం కోసం ఇప్పటికే నిధులు మంజూరై ఉన్నాయని, వెంటనే పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నాణ్యత విషయంలో రాజీపడకుండా యుద్ధప్రాతిపదికన పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, పోశెట్టిగౌడ్, ఇద్దయ్య, లక్ష్మణ్, సందీప్, సంషాద్, వెంకటేష్, హరి శంకర్, నిరంజన్, రమేష్, శ్రీను, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

పీర్ల పండుగ వేడుకల్లో..

ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడలో ఉన్న దర్గాలో గౌస్ ఆధ్వర్యంలో నిర్వ హించిన పీర్ల పండుగ ఉత్సవానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శివరా జ్‌గౌడ్, ఇమ్రాన్, పద్మారావు, సుబాబా, కల్యాణ్, సుధాకర్ పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామికి స్వాతినక్షత్ర పూజలు

ఖైల్‌కాలనీ, జూలై 5(ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం, స్వాతినక్షత్రం సందర్భంగా శనివారం లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో విశేష పంచామృతాభిషేకం, అర్చనలు జరిగాయి. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థానంలో గల లక్ష్మీనర సింహ స్వామి అంతరాలయంలో ఉదయం 108 సుగంధ నదీజలాలతో కూడిన ద్రవ్యాలు, మధు,ఫల రసాలతో అభిషేకం నిర్వహించారు. వేదోక్త మహా పంచామృతాభిషేకం, తామర పువ్వులతో పుష్పార్చన, సుదర్శన సహిత లక్ష్మీనరసింహ హోమం, సాయంత్రం లక్ష్మీనరసింహ స్వామి దివ్య కల్యాణం నిర్వహించారు.



విశేష పుష్పాలంకరణలో దర్శనమిచ్చిన లక్ష్మీనరసింహుడు

ఎల్జేపీ లేబర్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా సురేందర్

ఖైల్‌కాలనీ, జూలై 5(ఆంధ్రజ్యోతి): లోక్ జనశక్తి పార్టీ(ఎల్జేపీ) అనుబంధ సంస్థ లేబర్ సెల్ జనశక్తి మజ్దూర్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడిగా బీహెచ్ఎల్ ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సురేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు రాజేష్ పాశ్వాన్ నియామకపత్రం అందజేశారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, కార్మిక సమస్యల పరిష్కారం, రిజర్వేషన్ల అమలుపై దృష్టి సారించి, కార్మిక సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.



రాంవిలాస్ పాశ్వాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పార్టీ నాయకులు

రాంవిలాస్ పాశ్వాన్ జయంతి వేడుకలు

ఖైల్‌కాలనీ, జూలై 5(ఆంధ్రజ్యోతి): లోక్‌జనశక్తి పార్టీ వ్యవస్థాపకుడు రాంవిలాస్ పాశ్వాన్ జయంతి సందర్భంగా శనివారం బీహెచ్ఈఎల్ ఎస్సీ అసో సియేషన్ కార్యాలయంలో జయంతి వేడుకలను జనశక్తి మజ్దూర్ సంఘ్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను పలువురు కొని యాడారు. కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నాయకులు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

దోమల నివారణపై అవగాహన

హైదర్‌నగర్, జూలై 5(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జోన్ సీనియర్ ఎంట మాలజీ సూపర్‌వైజర్ డి.నరసింహులు దోమల నివారణలో భాగంగా నిజాంపేట అల్లాపూర్ సొసైటీ కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి యాంటీ లార్వా ఆపరేషన్ బృందాలను తనిఖీ చేశారు. డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఇంటి పరిసరాల్లో ఎక్కువగా నీరు నిల్వవుండకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ తేజశ్రీ, సూపర్ వైజర్ నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థల పరిశీలన

గచ్చిబౌలి, జూలై 5(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం అధికారులు స్థల సేకరణ కోసం విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ, జీహెచ్ఎంసీ, హౌసింగ్ బోర్డు అధికారులు మండలం పరిధిలోని గచ్చిబౌలి, చందానగర్, మియాపూర్, మాదాపూర్ ప్రాంతాల్లో పరిశీలించారు. గతంలో ప్రభుత్వ భూముల్లో వెలసిన బస్తీలను సందర్శించారు. ఇక్కడి ప్రజలను ఒప్పించి ఆ స్థలంలోనే అపార్టుమెంట్లు కట్టి పేదలకు అందిస్తామని అధికారులు బస్తీవాసులకు వివరించారు. అయితే అందుకు బస్తీవాసులు ముందుకు రావడం లేదు. 'మా స్థలంలో మీరు ఇళ్లుకట్టి ఇవ్వడం ఏంటి? ప్రభుత్వ భూముల్లో నిర్మించాలి కానీ, మా ఇళ్లను కూల్చి ఇక్కడే నిర్మాణం చేస్తారా' అని ప్రశ్నించారు. చందానగర్‌లోని వేముకుంట, ఇందిరానగర్, మియాపూర్‌లోని పోగుల ఆగయ్యనగర్, ఎంఏనగర్, ఓంకార్‌నగర్, నడిగడ్డతండా, మాదాపూర్‌లోని వడ్డెర బస్తీ, నవభారత్ నగర్‌లో అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీవాసులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈ బస్తీల్లోనే ఇందిరమ్మ ఇళ్లు కట్టి పేదలకు అందిస్తుందని, సహకరించాలని కోరారు. అందుకు వారు అంగీకరించకపోవడంతో అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ప్రాజెక్టు అధికారులు విజయలక్ష్మి, నాగలక్ష్మి, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.



చందానగర్ వేముకుంటలో బస్తీ వాసులతో మాట్లాడుతున్న అధికారులు



అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు

ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

గచ్చిబౌలి, జూలై 5(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నల్లగండ్ల 301, 302లోని ప్రభుత్వ భూమిలో వెలిసిన నిర్మాణాలను అధికారులు శనివారం కూల్చివేశారు. ప్రభుత్వ భూమిలో పలువురు గదులు, ప్రహరీ గోడలు నిర్మిస్తున్నారు. దీనిపై స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో తహసీల్దార్ వెంకారెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చంద్రారెడ్డి సిబ్బందితో వెళ్లి నిర్మాణాలను కూల్చివేశారు.

ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తాం

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, జూలై 5(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ కాయిదమ్మకుంట చెరువును సందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు కృషి చేస్తున్నామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కాయిదమ్మ చెరువు సందరీకరణ పనులను ఎమ్మెల్యే శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షకాలంలోపు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్న చెరువు సుందీకరణకు పరిసర ప్రాంతావాసులు కూడా తోడ్పాడు అందించాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులను సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందజేస్తామని చెప్పారు.



సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

నేడు అభయాంజనేయస్వామి విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభం

ఖైల్‌కాలనీ, జూలై 5(ఆంధ్రజ్యోతి): భారతీనగర్ డివిజన్ ఎంఐజీకాలనీ ఫేజ్1లోని రామాలయంలో ఏర్పాటు చేయనున్న 27 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభిస్తున్నామని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. గత నెలలో విగ్రహ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించామని, ఆదివారం ఏకాదశి పర్వదినం సందర్భంగా నిర్మాణ ప్రాంగణంలో విశేష పూజలు నిర్వహించి, పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కాలనీవాసులు, భక్తులు పాల్గొనాలని కోరారు.

రామచందర్‌రావుకు శుభాకాంక్షలు

గచ్చిబౌలి, జూలై 5(ఆంధ్రజ్యోతి): తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన రామచందర్‌రావును శేరిలింగంపల్లి పార్టీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ శనివారం పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్సులపై అధికారుల తనిఖీలు



లైసెన్సు లేనివారికి నోటీసులు జారీ చేసి నగదు వసూలు చేస్తున్న శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులు

గచ్చిబౌలి, జూలై 5(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ట్రేడ్ లైసెన్సులపై ప్రత్యేక బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ ఆదేశాల మేరకు ఉప కమిషనర్ ప్రశాంతి ప్రత్యేకంగా 9 బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు రెండు రోజులుగా సర్కిల్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేశాయి. గతంలో లైసెన్సులు తీసుకున్నవారు ఎంతమంది ఉన్నారు, రెన్యూవల్ చేసుకున్నారా లేదా అనేదానిపై ఆరా తీశారు. లైసెన్సులు తీసుకోని వారిని గుర్తించి కొత్తగా జారీ చేశారు. శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్లలో వ్యాపార సముదాయాలను తనిఖీ చేశారు. కొత్త లైసెన్సుల మంజూరుకు సుమారు రూ.5 లక్షలు వసూలు చేసినట్లు డీసీ ప్రశాంతి తెలిపారు. గతంలో లైసెన్సులు తీసుకుని రెన్యూవల్ చేసుకోని వారి నుంచి రూ.2లక్షలు వసూలు చేసినట్లు వెల్లడించారు.



ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

హైదర్‌నగర్, జూలై 5(ఆంధ్రజ్యోతి): సీపీఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను ఆగస్టు 19 నుంచి 22 వరకు గాజులరామారంలో నిర్వహిస్తున్నామని సీపీఐ మండల కార్యదర్శి కృష్ణ తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్రంలోని అన్ని మండలాల నుంచి ఎంపిక చేసిన 1000మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని, మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. శనివారం కూకట్‌పల్లి రాజీవ్ గాంధీనగర్‌లో ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో భాగంగా ప్రజలను కలిసి మద్దతు కోరారు. కార్యక్రమంలో మనోచారి, నారాయణ, చంద్రమ్మ, రాజుగౌడ్, ఉమారాణి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు సురక్షితమైన వాతావరణం అందించాలి

● కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, జూలై 5(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ నిజాంపేట్ రోడ్డులోని గ్రీన్ ఇండియా మిషన్‌లో భాగంగా స్మార్ట్ లివింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. సుస్థిర జీవన విధానాలను అవలంబించాలని, పచ్చదనం పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రీన్ ఇండియా మిషన్ లక్ష్యమైన అటవీ సంరక్షణ, జీవ వైవిధ్యం, పర్యావరణ సమతుల్యతను సాధించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు.



విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



రోడ్డుపై పడిన చెట్లను తొలగిస్తున్న సిబ్బంది

రోడ్డుపై పడిన చెట్ల తొలగింపు

హైదర్‌నగర్, జూలై 5(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో శుక్రవారం రాత్రి వీచిన ఈదురుగాలులు, వర్షానికి రెండు చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు కూకట్‌పల్లి సర్కిల్ డిజాస్టర్ వారికి సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న సిబ్బంది వాటిని తొలగించి స్థానికులకు ఇబ్బందులు లేకుండా చేశారు.

క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామంటూ రూ.2 లక్షలు కాజేశారు

లిమిట్ పెంచుతామంటూ వృద్ధుడికి కి ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు ఖాతాలో ఉన్న రూ.2.03 లక్షలు కొల్లగొట్టారు. షేక్‌పేట్‌లో ఉంటున్న వృద్ధుడు(67)కు జూన్ 30న సైబర్ నేరగాడు వీడియో కాల్ చేశాడు. తాను హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డు విభాగం అధికారినని పరిచయం చేసుకున్నాడు. క్రెడిట్ కార్డు లిమిట్ పెంచేందుకు లింక్‌ను తెరిచి వివరాలు నమోదు చేయాలని సూచించాడు. సహకరించే నెపంతో స్క్రీన్ షేరింగ్ చేయాలని సూచించాడు. లింక్ తెరిచి అందులో హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డుతోపాటు యాక్సిక్ బ్యాంక్ క్రెడిట్ కార్డు వివరాలు, నివాస ధృవపత్రం నమోదు చేయాలని సూచించాడు. మీ హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డు లిమిట్ రూ.2.50 లక్షలు పెరిగిందని, ఈ వివరాలు 24 గంటల్లో మీ ఫోన్‌పే యాప్‌లో కనిపిస్తాయని చెప్పాడు. వివరాలు సేకరించిన సైబర్ నేరగాడు కొద్ది సేపట్లో బాధితుడి బ్యాంకు ఖాతాలో ఉన్న రూ.2.03 లక్షలు వేరే ఖాతాలకు బదిలీ చేసుకున్నాడు. ఖాతాలో ఉన్న డబ్బు మాయం కావడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం ఠాణాలో ఫిర్యాదు చేశాడు.

మహిళల భద్రతకు పెద్దపీట

● సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, జూలై 5(ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మహిళల భద్రత కోసం ఉమెన్ సేఫ్టీ వింగ్ నిరంతరం పనిచేస్తోందని సీపీ అవినాష్ మహంతి అన్నారు. వారం రోజుల వ్యవధిలో (జూన్ 29 నుంచి జూలై 5 వరకు) కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో 154 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించారు. మహిళలను, యువతులను వేధిస్తున్న వారిపై, ఆన్‌లైన్‌లో వేధింపులకు గురిచేస్తున్న వారిపై 57 కేసులు నమోదు చేశారు. మహిళల భద్రతపై ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో 85 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గృహహింసకు సంబంధించి మహిళా పోలీస్‌స్టేషన్‌లో 29 ఫిర్యాదులు రాగా వాటిలో 11 మందిపై కేసులు నమోదు చేశారు. మిగతా జంటలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ బృందం ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో దాడులు చేసి వ్యభిచారం చేస్తున్న ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు 9 మంది యువతులను రక్షించారు. ఆపరేషన్ ముస్కాన్ 11లో భాగంగా 74 మంది చిన్నారులను కాపాడిన పోలీసులు, 69 మంది పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న వారిపై 23 కేసులు నమోదు చేశారు. భరోసా సెంటర్‌లో కుటుంబ కలహాలతో వచ్చిన 31 జంటలకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

కూకట్‌పల్లి, జూలై 5(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విద్యార్థులకు సూచించారు. కూకట్‌పల్లి డివిజన్ చైతన్య పాఠశాలలో మాక్ పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై విద్యార్థులు నిర్వహించిన ఎలక్షన్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని యువతకు పిలుపునిచ్చారు. ఓటు హక్కు అనేది రాజ్యంగం కల్పించిన హక్కు అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.



కార్పొరేటర్ సబీహబేగంకు వినతిపత్రం అందజేస్తున్న రాధాకృష్ణ సొసైటీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

● కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, జూలై 5(ఆంధ్రజ్యోతి): రాధాకృష్ణ హౌసింగ్ సొసైటీ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం హామీనిచ్చారు. రాధాకృష్ణ హౌసింగ్ సొసైటీ సంక్షేమ సంఘం సభ్యులు శనివారం కార్పొరేటర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ రాధాకృష్ణ హౌసింగ్ సొసైటీ కాలనీలో పర్యటించారు. డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో రాధాకృష్ణ హౌసింగ్ సొసైటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ సుభాని, ప్రధాన కార్యదర్శి నర్సింలు, సభ్యులు, సాంబయ్య, అమీర్, జలమండలి సిబ్బంది రమేశ్, సయ్యద్ రియాజ్, అస్లం, అబ్దుల్ హమీద్, మల్లేశ్, తాతారావు, రహీం, అక్రమ్ పాల్గొన్నారు.



జగన్నాథుని రథయాత్రలో పాల్గొన్న రవికుమార్‌యాదవ్, గంగాధర్

ఘనంగా జగన్నాథుడి రథయాత్ర

గచ్చిబౌలి, జూలై 5(ఆంధ్రజ్యోతి): ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మాన్ని మాత్రం వీడవద్దని లోకానికి చాటిన మహాగురువు జగన్నాథుడని నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ అన్నారు. శనివారం గచ్చిబౌలి నల్లగండ్లలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో జగన్నాథ్ రథయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవికుమార్‌యాదవ్, కార్పొరేటర్ గంగాధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి రథయాత్రను ప్రారంభించారు.

ఏవోసీ సెంటర్‌లో అగ్నివీరుల రిక్రూట్‌మెంట్ ర్యాలీ

అల్వాల్, జూలై 5(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో అగ్నివీరుల రిక్రూట్‌మెంట్ ర్యాలీ తేదీలు ఖరారయ్యాయి. ఈనెల 31 నుంచి సెప్టెంబరు 14 వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు రక్షణశాఖ పౌరసంబంధాల అధికారి శివహరి నాయక్ తెలిపారు. సికింద్రాబాద్‌లోని ఏవోసీ సెంటర్ జోగిందర్‌సింగ్ స్టేడియంలో ఈ ర్యాలీలు జరగనున్నాయి. ఈ నియామకాల్లో భాగంగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ (జీడీ), అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ పోస్టులను భర్తీ చేయనున్నారు. వివిధ కేటగిరీల్లో అత్యుత్తమ క్రీడాకారులకు ప్రత్యేక స్పోర్ట్స్ ట్రయల్స్ కూడా ఉంటాయని అధికారులు చెప్పారు. ఇందుకోసం జూలై 31న ఉదయం 6 గంటలకు జోగిందర్‌సింగ్ స్టేడియంలో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. పలు అథ్లెటిక్స్ రంగాలలో జాతీయ లేదా అంతర్జాతీయ స్థాయి క్రీడా సర్టిఫికెట్లు అవసరమని తెలిపారు. మరింత సమాచారం కోసం హెడ్‌క్వార్టర్ ఏవోసీ సెంటర్‌ను లేదా ఠీఠీఠీ.ాజీఱజీచీజ్ఱ్చటరుఱఇజీచి.జీ ను సందర్శించాలని పేర్కొన్నారు.


స్థానికులతో కలిసి పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ వీరేందర్‌రెడ్డి

అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి

నిజాంపేట్, జూలై 5(ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని పలు కాలనీల్లో కొనసాగుతున్న డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులను డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి స్థానికులతో కలిసి శనివారం పరిశీలించారు. నాణ్యత లోపించకుండా నిబంధనల ప్రకారం పనులు నిర్వహించాలని ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా పలు కాలనీల ప్రజలు తమ కాలనీల్లోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని కోరారు. వీరేందర్‌రెడ్డి వెంట శ్రీకాంత్, రంజిత్, కాలనీవాసులు ఉన్నారు.



ఎన్టీఆర్‌నగర్‌వాసులతో మాట్లాడుతున్న ధన్‌రాజ్‌యాదవ్

ప్రజా సమస్యలు తెలుసుకున్న మాజీ డిప్యూటీ మేయర్

నిజాంపేట్, జూలై 5(ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ 7వ డివిజన్ లేక్యూ కాలనీలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ శనివారం మార్నింగ్ వాక్ చేస్తూ కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్త, డ్రైనేజీ, వీధి కుక్కల బెడద వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ధన్‌రాజ్ యాదవ్‌కు తెలిపారు. స్పందించిన ఆయన మున్సిపల్ అధికారులతో మాట్లాడి కాలనీలో పేరుకుపోయిన చెత్తను తొలగించా లని, అవసరమైతే ప్రైవేట్ వాహనాలను ఏర్పాటు చేస్తామని సూచించారు. రోడ్ల మీద దారికి అడ్డంగా వాహనాలు నిలుప వద్దని, అడ్డదిడ్డంగా వాహనాలు పెడితే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బ్లూక్రాస్ సొసైటీ వారికి సమాచారం ఇచ్చి వీధి కుక్కల బెడద లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కాలనీలో లేక్యూ, ఎన్టీఆర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఏవోసీ సెంటర్‌లో అగ్నివీరుల రిక్రూట్‌మెంట్ ర్యాలీ

● **ఈనెల 31 నుంచి సెప్టెంబర్ 14 వరకు నిర్వహణ**

అల్వాల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో అగ్నివీరుల రిక్రూట్‌మెంట్ ర్యాలీ తేదీలు ఖరారయ్యాయి. ఈనెల 31 నుంచి సెప్టెంబరు 14 వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు రక్షణశాఖ పౌరసంబంధాల అధికారి శివహరి నాయక్ తెలిపారు. సికింద్రాబాద్‌లోని ఏవోసీ సెంటర్ జోగిందర్‌సింగ్ స్టేడియంలో ఈ ర్యాలీలు జరగనున్నాయి. ఈ నియామకాల్లో భాగంగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ (జీడీ), అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ పోస్టులను భర్తీ చేయనున్నారు. వివిధ కేటగిరీల్లో అత్యుత్తమ క్రీడాకారులకు ప్రత్యేక స్పోర్ట్స్ ట్రయల్స్ కూడా ఉంటాయని అధికారులు చెప్పారు. ఇందుకోసం జూలై 31న ఉదయం 6 గంటలకు జోగిందర్‌సింగ్ స్టేడియంలో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. పలు అథ్లెటిక్స్ రంగాలలో జాతీయ లేదా అంతర్జాతీయ స్థాయి క్రీడా సర్టిఫికెట్లు అవసరమని తెలిపారు. మరింత సమాచారం కోసం హెడ్‌క్వార్టర్ ఏవోసీ సెంటర్‌ను లేదా www.joinindianarmy.nic.in ను సందర్శించాలనిపేర్కొన్నారు.


మాక్‌పోలింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

● **కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు**

కూకట్‌పల్లి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విద్యార్థులకు సూచించారు. కూకట్‌పల్లి డివిజన్ చైతన్య పాఠశాలలో మాక్ పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై విద్యార్థులు నిర్వహించిన ఎలక్షన్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని యువతకు పిలుపునిచ్చారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాపు సంఘం అధ్యక్షుడిగా భగవాన్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా పీఎస్‌ఆర్‌కే భగవాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేపీహెచ్‌బీలో శనివారం కాపు సంఘం నాయకులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బీఎస్ మల్లేశ్వర్‌రావు, ప్రధానకార్యదర్శిగా అడబాల నరేన్, కోశాధికారిగా కొత్తపల్లి సుబ్బారావు, సంయుక్త కార్యదర్శిగా పిల్లా నారాయణరావు, కార్యవర్గ సభ్యులుగా పోతురాజు వెంకటసుభాష్, వలవల నాయుడు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు భగవాన్ మాట్లాడుతూ, అందరి సహకారంతో కాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.


అపరిశుభ్రంగా ఉన్న మూత్రశాల

నిర్వహణ లేక నిరుపయోగంగా..

షాపూర్‌నగర్, జూలై 5(ఆంధ్రజ్యోతి): ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన మూత్రశాల నీటి వసతి, కనీసం తలుపు, నిర్వహణ లేక అధ్వానంగా తయారయ్యాయి. దీంతో వీటిని వినియోగించేందుకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం నుంచి షాపూర్‌నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన యూనియన్ బ్యాంక్ సమీపంలో ఏర్పాటుచేసిన మూత్రశాల అపరిశుభ్రంగా ఉండి కంపుకొడుతోంది. దీంతో పాదచారులు, స్థానికులు వీటిని వాడటం మానేశారు. ఇలా నియోజకవర్గంలో ఎన్నో మూత్రశాలలు నిరుపయోగంగా ఉన్నాయని సర్వత్రా ఆరోపణలు నెలకొన్నాయి. ఇకనైనా అధికారులు ప్రజలకు ఉపయోగపడే విధంగా మూత్రశాలలో అన్ని వసతులు కల్పించాలని కోరుతున్నారు.

ప్రాణాలుపోతున్నా పట్టించుకోరా?

- ప్రమాదాలకు కేరాఫ్‌గా గాజుల రామారం- కైసర్‌నగర్ రోడ్డు
- స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో అతివేగంగా దూసుకెళ్తున్న వాహనదారులు
- నివారణ చర్యలపై ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం

గాజుల రామారం, జూలై 5 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా అధికారులకు కనువిప్పు కలగడం లేదు. ప్రమాదం జరిగినప్పుడు వచ్చి హడావుడి చేస్తున్న అధికారులు.. త్వరలోనే చర్యలు చేపడతామని స్థానికులకు హామీ ఇచ్చి తర్వాత పట్టించుకోవడం లేదు. గాజుల రామారం గ్రామం నుంచి కైసర్‌నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై జరుగుతున్న ప్రమాదాలే ఇందుకు నిదర్శనం. ప్రమాదాల కట్టడికి ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఈ మార్గంలో జరిగిన కొన్ని ప్రమాదాల వివరాలు ఇవీ..

- మద్యం మత్తులో ఉన్న ఓ కారు డ్రైవర్ వాహనాన్ని అతివేగంగా నడుపుతూ దేవేందర్‌నగర్ నుంచి గాజులరామారానికి వచ్చే ప్రధాన రోడ్డులో ఎల్ఎన్ బార్ మూలమలుపు వద్ద నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టాడు. దీంతో ఆ వ్యక్తి 100 మీటర్ల దూరంలో ఎగిరి పడి మృతి చెందాడు. ఫలితంగా మృతుడి కుటుంబం రోడ్డున పడింది.
- కైసర్‌నగర్ నుంచి షాపూర్‌నగర్‌కు వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థులు తెల్లవారుజామున తిరిగి వెళ్తుండగా కైసర్‌నగర్ ఆంజనేయ స్వామి గుడి వద్ద ఎదురుగా వచ్చిన డీసీఎం వ్యాన్ వారిని ఢీకొట్టింది. దీంతో వెనుక కూర్చొన్న విద్యార్థి డీసీఎం వ్యాన్ వెనుక టైర్ కిందపడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనం నడుపుతున్న వ్యక్తికి కాళ్లు, చేతులు విరిగి ఆస్పత్రి పాలయ్యాడు.
- ప్రగతినగర్ నుంచి వస్తున్న కారు దేవేందర్‌నగర్ మూల మలుపు వద్దకు రాగానే అదుపు తప్పి ఓ టీషాపు యజమానిని ఢీకొట్టడంతో అతడికి స్వల్ప గాయాలయ్యాయి.
- అలాగే దేవేందర్‌నగర్‌లోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమీపంలో రాత్రి వేళలో అధిక లోడ్‌తో వస్తున్న ఓ టిప్పర్ రోడ్డుపై ఉన్న హైటెన్షన్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో అది విరిగిపోయింది. ప్రమాదం రాత్రి జరగడం, ఆ సమయంలో రోడ్డుపై జన సంచారం లేక పోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలుపుతున్నారు.


ప్రమాదాలు జరుగుతున్న రోడ్డు

స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్లే..

వాహనాల వేగాన్ని నియంత్రించడలో అధికారులు విఫలమౌతున్నారు. తమ ఇష్టం వచ్చినట్లు వాహనాలను నడుపుతూ ఎదురుగా వచ్చే వారిని ఢీకొట్టడంతో ఇక్కడ ప్రమాదాలు ఎక్కువగా జరుతున్నాయని దేవేందర్‌నగర్ వాసులు చెప్తున్నా రు. ఆకతాయిలు కూడా తమ ద్విచక్ర వాహనాలపై రోడ్లపై స్పీడ్‌గా వస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతోనే ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెప్తున్నారు. గతంలో జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు రోడ్డు మధ్యలో ప్లాస్టిక్ పోల్స్‌ను ఏర్పాటు చేశారు. అవి పూర్తిగా పాడై పోవడంతో యథాస్థానానికి వచ్చాయి.

నిబంధనలపై అవగాహన కల్పించాలి



రోడ్డుపై ప్రమాదాలక జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. వాహనదా రులు తమ ఇష్టం వచ్చినట్లు రోడ్డుపై వెళ్లకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా వాహనదారులకు అవగాహన కల్పించాలి. ప్రమాదాలు జరిగినప్పుడే కాకుండా ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.

- మహేష్, మహాదేవపురం

ఆరోగ్య కేంద్రం,స్కూల్ ఏర్పాటు చేయండి

● **అధికారులను కోరిన ఎమ్మెల్యే వివేకానంద్**

పేట్‌బషీరాబాద్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయంలో వసతులు కల్పించాలని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులను కోరారు. పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన రెండు పడకల ఇళ్ల సముదాయంలో మౌలిక వసతుల అభివృద్ధిపై హౌసింగ్ కార్పొరేషన్, మున్సిపల్, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇళ్ల సముదాయం వద్ద మంజీరా నీటి సౌకర్యం, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, లిఫ్ట్, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలన్నారు. కరెంట్ మీటర్లను జీహెచ్ఎంసీ పేరు మీద కాకుండా లబ్ధిదారుల పేరు మీద మార్చి , వారికే బిల్లులు ఇవ్వాలన్నారు. అత్యవసర సమయాల్లో అందరికీ ఉపయోగపడేందుకు ఆరోగ్య కేంద్రంతో పాటు అంగన్‌వాడీ సెంటర్లు, ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు సాబేరు అలీ, వెంకటేష్ నాయక్, హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ రవీందర్, నిజాంపేట కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, మాజీ ప్రజా ప్రతినిధులు బాలాజీ నాయక్, జె.కృష్ణ యాదవ్, శ్రీనివాస్, సునీల్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

జీడిమెట్ల, జూలై 5(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సర్వతోముఖాభివద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్యనగర్ బి.బస్తీలో రూ. 45 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అశోక్, వేంకటేశ్వరా ఆలయ మాజీ చైర్మన్ వేణుయాదవ్, నాయకులు మాలయ్య, శశి, బాబూగౌడ్, ఇందిర, త్రివేణి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

నేటి విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని, విద్యా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రోబోటిక్ విద్య ఎంతో అవసరమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ భగత్‌సింగ్ మార్గ్ లోని చైతన్య విద్యా నికేతన్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన రోబోటిక్ ల్యాబ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతి గదులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా విద్యాధికారిని విజయకుమారి, కార్పొరేటర్ జగన్, తస్మా రాష్ట్ర అధ్యక్షుడు, చైతన్య విద్యా సంస్థల చైర్మన్ సీహెచ్ యాదగిరి. మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, కోశాధికారి పరశురామ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

సార్వత్రిక సమ్మెకు ప్రజాసంఘాల మద్దతు

షాపూర్‌నగర్, జూలై 5(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ఈనెల 9వ తేదీన నిర్వహించే సార్వత్రిక సమ్మెకు ప్రజాసంఘాలైన డీవైఎఫ్ఐ, ఐద్వా ప్రజాతంత్ర మహిళా సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా శనివారం షాపూర్‌నగర్ కార్యాలయంలో సమ్మె పోస్టర్‌ను విడుదల చేశారు. డివైఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పసుల అంజయ్య, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు, ఐద్వా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు రావుల స్వాతి మాట్లాడుతూ, యువతీయువకులు, మహిళలు, నిరుద్యోగులు అందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టుబడిదారీ ప్రయోజనాల కోసం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోసం, 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెను మన ప్రాంతంలో కూడా జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి ఎండి భాష, యువజన సంఘం నాయకులు సాయికుమార్, బీరయ్యలు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు పెద్దపీట

● **సీపీ అవినాష్ మహంతి**

హైదరాబాద్ సిటీ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మహిళల భద్రత కోసం ఉమెన్ సేఫ్టీ వింగ్ నిరంతరం పనిచేస్తోందని సీపీ అవినాష్ మహంతి అన్నారు. వారం రోజుల వ్యవధిలో (జూన్ 29 నుంచి జూలై 5 వరకు) కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో 154 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించారు. మహిళలను, యువతులను వేధిస్తున్న వారిపై, ఆన్‌లైన్‌లో వేధింపులకు గురిచేస్తున్న వారిపై 57 కేసులు నమోదు చేశారు. మహిళల భద్రతపై ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో 85 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గృహహింసకు సంబంధించి మహిళా పోలీస్‌స్టేషన్‌లో 29 ఫిర్యాదులు రాగా, వాటిలో 11 మందిపై కేసులు నమోదు చేశారు. మిగతా జంటలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ బృందం ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో దాడులు చేసి వ్యభిచారం చేస్తున్న ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు, 9 మంది యువతులను రక్షించారు. ఆపరేషన్ ముస్కాన్ 11లో భాగంగా 74 మంది చిన్నారులను కాపాడిన పోలీసులు, 69 మంది పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న వారిపై 23 కేసులు నమోదు చేశారు. భరోసా సెంటర్‌లో కుటుంబ కలహాలతో వచ్చిన 31 జంటలకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

అహో.. బ్రహ్మకమలం !



దవళ వర్ణంలో మెరిసిపోతూ కనువిందు చేస్తున్న ఈ పుష్పం పేరు బ్రహ్మకమలం. హిమాలయ ప్రాంతంలో సహజసిద్ధంగా పెరిగే పవిత్రమైన ఈ మొక్కను ఇళ్లలో పెంచుకోవడం అదృష్టంగా భావిస్తారు. సాధారణంగా జూలై-సెప్టెంబర్ మాసాల్లో రాత్రిపూట మాత్రమే ఈ పుష్పం వికసిస్తుంది. ఎంతో అరుదైన ఈ పువ్వు చింతల్‌లో నివసిస్తున్న షాపూర్‌నగర్ మీసేవ కేంద్రం మేనేజర్ మట్లపూడి జెన్నీఫర్ ఇంటి పెరటిలో శనివారం పూసింది. దీనిని చూసేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో వచ్చారు.

- షాపూర్‌నగర్, జూలై 5(ఆంధ్రజ్యోతి)


విద్యార్థుల ఆందోళనలో ధ్వంసమైన పూలకుండీలు

హాజరుశాతం లేదని ఫీజుల వసూలు

● **ఇంజనీరింగ్ కాలేజీ ఎదుట ఎన్ఎస్‌యూ ఆందోళన,ఉద్రిక్తత**

పేట్‌బషీరాబాద్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): పరీక్షలు రాసేందుకు హాజరు శాతం లేదని విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపిస్తూ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎదుట ఎన్ఎస్‌యూ నాయకులు, విద్యార్థులు శనివారం ఆందోళనకు దిగారు. కళాశాల ఆవరణలోని పూలకుండీలను, అద్దాలను పగులగొట్టారు. దీంతో స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ, వారి భవిష్యత్‌తో చెలగాటమాడుతున్న కళాశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమ వద్దకు కళాశాల సిబ్బంది వచ్చి రెచ్చకొట్టడంతోనే ఉద్రిక్తత నెలకొందని ఎన్ఎస్‌యూ నాయకులు ఆరోపించారు. ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విద్యార్థి నాయకులకు నచ్చజెప్పి అక్కడ నుంచి పంపేశారు. దీంతో వివాదం సద్దుమణిగింది.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్‌గా పి.సుజాత శనివారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ మండలంలోని ప్రభుత్వ భూములను పరిరక్షిస్తానని అన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

- గాజులరామారం, జూలై 5 (ఆంధ్రజ్యోతి)

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

హైదర్‌నగర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. గ్రీన్ ఇండియా మిషన్‌లో భాగంగా హైదర్‌నగర్ లోని నిజాంపేట్ రోడ్డులో శనివారం స్మార్ట్ లివింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి కార్పొరేటర్ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఏజీఎం శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సింధూష, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు


విద్యార్థి సంఘాల నాయకులతో మాట్లాడుతున్న పోలీసులు

బస్సు ఢీకొని యువకుడి దుర్మరణం

పేట్‌బషీరాబాద్, జూలై 5(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడిని ప్రైవేట్ బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... బహదూర్‌పల్లికి చెందిన జహంగీర్ కుమారుడు జమలాపూర్ మనోహర్ (22) సికింద్రాబాద్‌లోని యశోదా ఆస్పత్రి లైఫ్‌సైన్స్‌లో ట్రైనింగ్ తీసుకుంటున్నాడు. శనివారం ఉదయం రోజూ మాదిరిగానే సికింద్రాబాద్‌కు వెళ్తుండగా మార్గం మధ్యలోనే దూలపల్లి అశోకా లైలాండ్ గ్యారేజ్ మూలమలుపు వద్ద ప్రైవేట్ బస్సు రైట్‌టర్న్ తీసుకుంటుండగా జమలాపూర్ మనోహర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై మృతి చెందాడు. స్థానికులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని స్వాధీనం చేసుకొని, కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తొలగింపునకు నోచుకోని చెత్త

షాపూర్‌నగర్, జూలై 5(ఆంధ్రజ్యోతి): గుట్టలుగా పేరుకుపోయిన చెత్తకు మోక్షమెప్పుడు కలుగుతుందోనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హెచ్ఏఎల్ కాలనీ, నెహ్రూనగర్‌ల మధ్యలో రోడ్డుపక్కన చెత్త గుట్టలు గుట్టలుగా పేరుకుపోయి ఉంది. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఈ చెత్త కుళ్లి దుర్వాసన వస్తోంది. దీంతో ఈ మార్గంలో వెళ్లే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరికి వారే పట్టించుకోపోవడంతో సమస్య తీవ్రతరం అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా అధికారులు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు.


రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త